www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 104 శుక్రవారం, ఆగస్టు 28, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

- ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమం
- క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 27 :** దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అలథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తా_యన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోవడానికి యువశక్తితో మిగతా2లో...

# మీరాలం చెరువుకు మహార్దశ

- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం
- పనులను పరిశీలించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఆగస్టు 27 :** హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినో దాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మి కంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో మిగతా2లో...

## యశోదాలో గవర్నర్‌కు సిఎం పరామర్శ



**హైదరాబాద్,ఆగస్టు 27 :**అనారోగ్యంతో హై టెక్ సిటీ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను సిఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలసి వెళ్లిన సిఎం గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. ఈ మేరకు గవర్నర్ ఆరోగ్యంపై వైద్యులను ఆరా తీసారు.

## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

- అధిష్టానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం
- కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్



**నిజామాబాద్,ఆగస్టు 27 :** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ మిగతా2లో...

## యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

- మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 27 :** లోక్‌సభ నియోజకవర్గాలను యధావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, మీరు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన మిగతా2లో...

## 1,600 మంది గల్లంతు



**నేపాల్,ఆగస్టు 27 :** నేపాల్-టిబెట్ సరహద్దుల వెంబడి సంభవించిన మెరుపు వరదల బీభత్సంలో 288 మంది భారతీయులు గల్లంతయ్యారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రకటించింది. మరో 200 మంది భారతీయ పౌరులు చైనా వైపు టిబెట్‌లో చిక్కుకుపోయినట్టు తెలిపింది. వారికి సహాయం అందించేందుకు రెండు దేశాల అధికారులతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపు తున్నట్టు పేర్కొంది. నేపాల్‌లో సహాయక చర్యలు వేగం పుంజుకున్న నేపథ్యంలో సంక్షోభాన్ని అధిగమించేందుకు ఆ దేశానికి భారత్ భుజం భుజం కలిగి అండగా మిగతా2లో...

## బిఆర్ఎస్ హస్తగతానికి హరీష్‌రావు కుట్ర: కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,ఆగస్టు 27 :**బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు ఆ పార్టీ నేత హరీష్ రావు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఇందుకోసం తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. ఇటీవలే మెదక్ జిల్లా ఎంఎల్ఎలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించారని, ఆ సమావేశంలో ఉన్న ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారని అన్నారు. కెసిఆర్ వారసత్వం కెటిఆర్‌కు రావద్దని ఆ సమావేశంలో మిగతా2లో...



## కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు

**హనుమకొండ,ఆగస్టు 27 :** పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. హనుమ కొండలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆయనను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## ఎలక్ట్రిక్ ఆటోలకు రూ. లక్షన్నర సబ్సిడీ



**హైదరాబాద్,ఆగస్టు 27 :**రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు రవాణా రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో వాయు, శబ్ద కాలుష్యాలను తగ్గించడంతో పాటు ఆటో డ్రైవర్లపై ఇంధన భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్- 2026'ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ పథకం ద్వారా తొలి విడతలో భాగంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ కోసం ప్రభుత్వం రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. హైదరాబాద్‌లోని కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని(ఓఆర్ఆర్ లోపు) పాత పెట్రోల్, డీజిల్ ఆటో డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుంది. మిగతా2లో...

## ఈషా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

- 80 మంది సంస్థ యాత్రికులు వరదల్లో గల్లంతు
- కన్నీటి పర్యంతం అయిన జగ్గీవాసుదేవ్


2లో

# మీరాలం చెరువుకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

# ఘనంగా మాచారెడ్డి పీఏసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**• రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం • ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**



**హైదరాబాద్,ఆగస్టు 27 :** మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ తోపాటు పాలకవర్గ సభ్యులు పమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో పీఏసిఎస్‌లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి వనరుల అభివృద్ధి, రైతు బీమా వంటి కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాచారెడ్డి పీఏసిఎస్ నూతన చైర్మన్ నౌసిలాల్ నాయక్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన షబ్బీర్ అలీ రైతులు పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. సంఘంను ఆర్థికంగా బలోపేతం చేస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామిగౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజుగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ ఆటోలకు రూ. లక్షన్నర సబ్సిడీ

(మొదటి పేజీ తరువాయి)

దీని ద్వారా డ్రైవర్ల కోసం రెండు ప్రధాన ఆప్షన్లను అధికారులు అందుబాటులోకి తెచ్చారు.మొదటి ఆప్షన్ కింద ఉన్న పాత ఆటో ఇనుప చట్రం(ఫ్రేమ్)ను అలాగే ఉంచి, పెట్రోల్ లేదా డీజిల్ ఇంజిన్ స్థానంలో ఏఐఎస్ 123 ప్రమాణాలు కలిగిన ఎలక్ట్రిక్ కిట్‌ను (ఫిక్స్‌డ్ లేదా స్వాపింగ్ బ్యాటరీతో) అమర్చుకోవచ్చు. రెండవ ఆప్షన్ కింద పాత ఆటోను స్క్రాప్ చేసి, కొత్త ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేయవచ్చు. ఈ ప్రక్రియ మొత్తాన్ని 16 వారాల ప్రణాళికతో ఆన్‌లైన్ ద్వారా పూర్తి పారదర్శకంగా అమలు చేయనున్నారు. ఇలా కొత్త ఈవీ ఆటోలను కొనుగోలు చేసే డ్రైవర్లకు ప్రభుత్వం రూ.1.5 లక్షల వరకు సబ్సిడీని అందజేయనుంది. ఈ పథకం అమల్లోకి వస్తే ఆటో డ్రైవర్లకు ఇంధన ఖర్చులు పూర్తిగా తగ్గి ఆర్థికంగా భారీ లబ్ధి చేకూరనుంది. అలాగే, నగరంలో కాలుష్యం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. త్వరలోనే ఈ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది.



# యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేక పోయిందని పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూట మి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్ని స్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమి టేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఈ అంశంపై తాను గతంలో జులై 16న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పం దన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ మాట్లాడుతూ.. 97 జివోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాన విద్యార్థుల ఉద్యమాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఏంటని దుయ్యబట్టారు. అంతకు ముందు హనుమకొండలోని కలెక్టరేట్ వద్ద టిఎన్‌జివొ‌లు నిర్వహించిన ధర్నాలో హరీశ్ రావు మద్దతు తెలిపారు. దీంతో పోలీసులు అయన్ను అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు.

# రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఆగస్టు 27 :**
రాష్ట్ర ప్రజలకు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఆడబిడ్డల సంక్షేమం, భద్రత, సాధికారతకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాఖీ పౌర్ణమి పండుగను రాష్ట్ర ప్రజలందరూ సోదరభావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరారు.

# దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# 1,600 మంది గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తుందని ప్రకటించింది. ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ గురువారంనాడిక్కడ మీడియాతో ఆ వివరాలు తెలియజేశారు. 'ఆచూకీ తెలియకుండా పోయిన 288 మంది భారతీయుల్లో త్రిశూలి-1 విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది ఉన్నారు. ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం వారి ఆచూకీ కోసం ప్రాజెక్టు అధికారులతో సంప్రదిస్తోంది.తమిళనాడు నుంచి 37 మంది, 49 మందితో కూడిన రెండు పర్యాటక బృందాలు ఉన్నాయి. వీరు సమ్రాట్, ఫ్లై ఎవరెస్ట్ ట్రావెల్ ఏజెన్సీల ద్వారా కైలాస్ మానసరోవర్ యాత్రకు వెళ్లారు. పశ్చిమబెంగాల్ నుంచి 32 మంది, కేరళ నుంచి 33 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన 62 మంది ఉన్నారు. సహాయక చర్యల విషయంలో నేపాల్ అధికారులతో సంప్రదిస్తున్నాం' అని జైశ్వాల్ చెప్పారు. ఇంతవరకూ తమిళనాడుకు చెందిన 21 మందిని కాపాడినట్టు జైశ్వాల్ తెలిపారు. చైనా వైపు 200 మంది భారతీయులు కోసం విజ్ఞప్తి చేస్తున్నారని చెప్పారు. వీరిలో 95 మంది గార్చుస్‌లో ఉన్నారని, వారు నేపాల్‌లోకి ప్రవేశించేందుకు ముందుకు సాగుతున్నారని చెప్పారు. మరో నలుగురు గీలాంగ్ నగరంలో, 13 మంది జుటుల్పుక్‌లో ఉన్నారన వివరించారు. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితి ఎక్కడికప్పుడు మారుతోందన్నారు. భారతీయులను రక్షించేందుకు సంబంధిత అధికారులతో భారత నిరంతం సంప్రదింపులు సాగిస్తోందన్నారు.

# ఈశా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

**చెన్నై,ఆగస్టు 27** ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు నేపాల్ వరదల్లో గల్లంతైన నేపథ్యంలో సంస్థలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సద్గురు అనుచరులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. సాధారణంగా నవ్వుతూ కనిపించే సద్గురు జగ్గీ వాసుదేవ్ కూడా దుఃఖాన్ని అణుచుకోలేక పోయారు. కైలాశ్ యాత్ర అనంతరం ఈశా ఫౌండేషన్ యాత్రికులు టిబెట్‌లోని గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్న సమయంలో వరద ముంచెత్తినట్టు తెలుస్తోంది. టిబెట్‌లో జరిగిందని చెబుతూ సద్గురు కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం అక్కడికి వెళదామ నుకున్నా కుదరలేదని చెప్పారు. గల్లంతైన వారి గురించి ఇప్పటివరకూ తమకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని అన్నారు. పరిస్థితి చాలా దారుణంగా కనిపిస్తోందని భావోద్వేగానికి లోనయ్యారు. గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్‌లో ఈశా యాత్రికుల బృందం ఉన్న సమయంలో ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తిందని చెప్పారు. తాము ఇమిగ్రేషన్ సెంటర్‌కు వచ్చినట్టు ఈశా గ్రూప్ లీడర్ ప్రవీణ్ నుంచి తనకు ఉదయం 9.05 గంటలకు మెసేజీ వచ్చిందని సద్గురు చెప్పారు. ఆ తరువాత 9.14కు ఆ భవన సముదాయాన్ని వరద ముంచెత్తిందని అన్నారు. గ్రూప్ లీడర్ ప్రవీణ్‌తో ఈశా ఫౌండేషన్ రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని చెబుతూ కన్నీటి పర్యంత మయ్యారు. కొన్ని క్షణాలకు తేరుకున్న ఆయన మళ్లీ మాట్లాడుతూ ప్రవీణ్ వద్ద ఉన్న నేపాల్ ఫోన్ నెంబర్ ఆ రోజంతా యాక్టివ్‌గా లేదని చెప్పారు. 'ఆయన దాటి వచ్చి ఉంటే నేపాల్ ఫోన్ యాక్టివ్ అయ్యి ఉండేది. కానీ అలా జరగలేదు. అంటే, గ్రూప్ మొత్తం ఇమిగ్రేషన్ సెంటర్‌లోనే ఉండి ఉంటుంది' అని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాను మరికొంత మందితో కలిసి అక్కడికి వెళ్లేందుకు భారత్, చైనాల అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టిబెట్‌లో మంచు చరియలు విరిగిపడటంతో అక్కడి నదిలో పోటెత్తిన వరద దిగువ ఉన్న నేపాల్‌లో జలప్రయళం సృష్టించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో 170 మంది మరణించగా, 1500 మంది గల్లంతయ్యారు. ఈ ఘటనలో గల్లంతైన భారతీయుల్లో 100 మంది ఆచూకీ తెలిసినట్టు సమాచారం.

# ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వ లేదన్నారు. ఇకపోతే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు సర్ నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ హస్తగతానికి హరీష్‌రావు కుట్ర: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారని చెప్పారు. బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు సిఎం రేవంత్‌రెడ్డితో, బిజెపితో దోస్తానా చేస్తున్నారని ఆరోపించారు. బిజెపితో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. ఇప్పుడు తాను బిఆర్ఎస్‌లో లేను అని, ఆ పార్టీ ఎటు పోయినా తనకు సంబంధం లేదని అన్నారు. కానీ హరీష్‌రావు గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

.తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని మండిపడ్డారు. బ్రహ్మణ పరిషత్‌కు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్‌గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అని, తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా..? అని నిలదీశారు.యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే సిఎం పట్టించుకోలేదని పేర్కొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన జర్మనీ దేశస్తులు





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 27(పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను జర్మనీ దేశానికి చెందిన సాండ్రో కోట్, స్టెపానీ ఎంజిల్మెన్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ రామప్ప అర్కిటెక్చర్ అమెజింగ్ గా ఉందని, భారతదేశమన్న, హిందు సంస్కృతి అన్న తమకు ఇష్టమని, కరీంనగర్ లోని తమ స్నేహితుడి పెళ్లికి వచ్చామని, ఇక్కడికి వచ్చాక సంస్కృతి సాంప్రదాయలు, ఆతిథ్యం తమకెంతో నచ్చాయని అన్నారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్, అరుణ్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

## ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు




**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 27 (పీపుల్స్ న్యూస్)** స్థానిక ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు విద్యార్థులకి రాఖీ కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమాని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ గడ్డం కృష్ణ చైతన్య మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముల అనుబంధానికి ప్రతిరూపకంగా సోదరి సోదరునికి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రేమతో కట్టే పట్టియే రాఖీ అని దీనినే రక్షాబంధన్ అని అంటారని రక్ష అంటే రక్షణగా బంధన్ అంటే బంధంగా కలకాలం ఉండేదని తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు రాఖి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

**బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక: మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి 27 (పీపుల్స్ న్యూస్)**
గోవిందరావుపేట బంజారా సోదర, సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే తీజ్ పండుగ వేడుకల్లో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో సర్పంచ్ బూక్యా సుమలత గారి ఇంటివద్ద ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాల్లో మంత్రి సీతక్క పాల్గొని బంజారా సోదర, సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తీజ్ పండుగ శు భసందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించిన మంత్రి సీతక్క, బంజారా సమాజం అభివృద్ధి, సంక్షేమం కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు బంజారా సమాజానికి తీజ్ పండుగ ఎంతో ప్రత్యేకమైనదని మంత్రి సీతక్క అన్నారు. ప్రకృతి పట్ల ప్రేమ, కుటుంబ బంధాలు, మహిళల భక్తిశ్రద్ధలు, సంప్రదాయాల పరిరక్షణ వంటి అనేక గొప్ప విలువలను తీజ్ పండుగ ప్రతిబింబిస్తుందని తెలిపారు. తరతరాలుగా వస్తున్న బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తీజ్ పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, పాటలు పాడుతూ, నృత్యాలతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం బంజారా సంస్కృతిలోని వైవిధ్యాన్ని చాటుతుందని మంత్రి సీతక్క అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. బంజారా సమాజ సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, విద్య, ఉపాధి, అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రతి కుటుంబం సంతోషంగా, ఆత్మగౌరవంతో




జీవించేలా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్ తో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా మాట్లాడాలి

**-- కూకట్‌పల్లి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి స్పందన**

**--:భావోద్వేగ వ్యాఖ్యలకు బదులుగా భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి**



**బాలానగర్ ఆగస్టు 28 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన సమస్యలపై ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సూచించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, ప్రజలను భావోద్వేగాలకు గురిచేసే వ్యాఖ్యలకంటే వారి సమస్యలకు పరిష్కారం చూపడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి కూకట్‌పల్లి నియోజకవర్గంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన సమస్యలపై ప్రజల్లో ఆందోళన ఉందని యుగంధర్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకు బదులుగా ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. 22ఏ జాబితా లో ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేసి, ఏళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలపై రాజకీయాలకు అతీతంగా చర్చ జరగాలి ప్రజల భూములు, ఆస్తులు, మౌలిక వసతులు, అభివృద్ధి వంటి అంశాలపై రాజకీయాలకు అతీతంగా చర్చ జరగాలని యుగంధర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తులు చేసే ప్రతి వ్యాఖ్య ప్రజల్లో ప్రభావం చూపుతుందని, అందువల్ల సంయమనంతో, బాధ్యతాయుతంగా మాట్లాడటం అవసరమని సూచించారు. వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలకంటే ప్రజలకు ఉపయోగపడే అంశాలపై దృష్టి సారించడం మంచిదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలి కూకట్‌పల్లి ప్రజలు తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోరుకుంటున్నారని యుగంధర్ రెడ్డి తెలిపారు. భూముల సమస్యలు, రహదారులు, డ్రైనేజీ, మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజల తరఫున మాట్లాడుతున్నామని చెప్పడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ కూడా ఉండాలని అన్నారు. ప్రజలకు అండగా నిలవడం మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో అందరూ కలిసి పని చేయాలని, కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలని యుగంధర్ రెడ్డి పిలుపునిచ్చారు

# ఆదర్శ రైతు గుమ్మడి లింగన్న

- నివాళులర్పించిన ప్రముఖులు
- లింగన్న మృతి రైతులకు తీరనిలోటు
- వరంగల్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్
- ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గజ్జల శ్యాంసుందర్

**ములుగు, జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 27( పీపుల్స్ న్యూస్)**
ఆదర్శ రైతు గుమ్మడి లింగన్న మరణం తీరని లోటు అని ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గజ్జల శ్యాంసుందర్, వరంగల్ 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లింగయ్య ఆదర్శ రైతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, గురువారం పలువురు ప్రముఖులు గ్రామానికి చేరుకొని లింగయ్య చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం తీసుకువచ్చిన ఆదర్శ రైతుగా గుమ్మడి లింగయ్య పేరు కీర్తి సంపాదించాడని, తెలిపారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఆధునిక వ్యవసాయ, పామ్ ఆయిల్ తదితర పంటలను డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేసి పలువురికి ఆదర్శప్రాయుడయ్యాడని వారు పేర్కొన్నారు. ఆయనకు భార్య, కుమారుడు గుమ్మడి తిరుమల్, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల సలేంద్రం, కలాం



ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లబెల్లి సాంబయ్య పటేల్, ఆదర్శ ఉపాధ్యాయులు, సూత్రాల రవి, నాయకులు ముష్కమల్ల సాంబయ్య, వరంగల్ నాయకులు సంతోష్, సిరంగి వెంకన్న, మాజీ సర్పంచ్ గుమ్మడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో అర్ధరాత్రి డీజే హంగామా.. పోలీసుల కేసు నమోదు

**బాలానగర్ ఆగస్టు 28 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్‌లో అర్ధరాత్రి వేళ అధిక శబ్దంతో డీజే సంగీతం వినిపించడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిన ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 27న అర్ధరాత్రి 12.06 గంటల సమయంలో బలానగర్‌లోని వినాయకనగర్‌లో హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎం సమీపంలో శబ్ద కాలుష్యం జరుగుతోందంటూ అత్యవసర పోలీసు సేవలకు సమాచారం అందింది. దీంతో గస్తీ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది బి. రాజు, నరేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ కొంతమంది వ్యక్తులు డీజే పరికరాలతో అధిక శబ్దంతో సంగీతాన్ని వినిపిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఘటనపై విచారణ చేపట్టగా, కార్యక్రమాన్ని శివ నిర్వహించినట్లు, డీజే పరికరాలను దేవా ప్యాడ్ బ్యాండ్ వారు ఏర్పాటు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రజలకు అసౌకర్యం కలిగించేలా అర్ధరాత్రి వేళ అధిక శబ్దంతో డీజే నిర్వహించి న ఘటనపై బలనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శబ్ద కాలుష్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## జడ్పీహెచ్ఎస్ ఉన్నంత పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత



**నర్వ ఆగస్టు 27**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పూర్వ విద్యార్థులు2001బి2002 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు చదువుకున్న నర్వ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కు పదివేల విలువ చేసే ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ బెల్ ను విరాళంగా అందించారు.. ఇప్పటి వరకే ఆ బ్యాచ్ వాళ్ళు చాలా విరాళం అందించి పాఠశాలకు చేయూతను అందిస్తూ వస్తున్నారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సునీత పూర్వ విద్యార్థులు అందించిన సహాయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత, పూర్వ విద్యార్థులు ఆర్ అయ్యన్న, దివాకర్,ఉపాధ్యాయులు మధుసూదన్, రాజు, శ్రీశైలం, ప్రకాష్, శ్రీనివాసులు,విజయ్ కుమార్, స్వరూప, యాదమ్మ, సురేష్, మురళీ ప్రసాద్, అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి ,ఆగస్టు 27**

తుర్కపల్లి మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ని గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు పెండెం రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్, ప్రధాన కార్యదర్శి పులిగిల్ల స్వామి, కోశాధికారి చాంద్ పాషా, గౌరవ సలహాదారుడు బురాన్, సహాయ కార్యదర్శి బేతాళ బాబు లను శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి ,సర్పంచులు భూక్య రాజారాం నాయక్, సోన్నాయిల రఘు, కొండాపూర్ మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం,ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, నాయకులు పట్టు నాయక్, మోహన్ బాబు నాయక్, చిన్న నాయక్ ,జర్నలిస్టులు పాముల మహేందర్, ఆకుల నవీన్, సుంకి శివ, పుట్ట శివ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి.



**తుర్కపల్లి, ఆగస్టు 27**

తుర్కపల్లి మండలం దయ్యం బండ తండా గ్రామపంచాయతీ ఆమ్లెట్ ఆఫ్ మంచిరోని మామిళ్ల గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో సిఆర్ఆర్ నిధులతో నాలుగు లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ నాయక్, ఉపసర్పంచ్ మాడోత్ నవీన్ నాయక్, వార్డు సభ్యులు మహేందర్ నాయక్, మాడోతు లచ్చి రామ్ నాయక్, మాడోతు సరోజా లక్ష్మణ్ నాయక్ ,మండల ఫిషర్మెన్ చైర్మన్ ఉచితపు వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉచితపు బాలరాజు, గ్రామస్తులు తుమ్మల తిరుపతిరెడ్డి, ఉచితపు దశరథ, గుండు భూపాల్ రెడ్డి ,తుమ్మల మల్లారెడ్డి, తాటికొండ బాలరాజు, తాటికొండ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహిమోద్దిన్ .

**- చిన్న కుమార్తె విద్యకు రూ.28,500 ఆర్థిక సాయం.**



**దౌల్తాబాద్ ఆగస్టు 27**

దౌల్తాబాద్ మండలంలోని గువ్వలేగి గ్రామానికి చెందిన సీసీ బాలరాజు కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహిమోద్దిన్ పరామర్శించారు. బాలరాజు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బాలరాజు చిన్న కుమార్తె బోయిని దీపిక వైష్ణవి పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విషయం తెలుసుకున్న రహిమోద్దిన్ ఆమె చదువుకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. దీపిక ఒక సంవత్సరం పాటు పాఠశాలలో చదువుకునేందుకు అవసరమైన రూ.28,500 ఫీజును తానే చెల్లించనున్నట్లు తెలిపారు.చిన్నారి విద్యాభ్యాసం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. బాలరాజు కుటుంబానికి అండగా నిలుస్తూ, ఆయన కుమార్తె విద్యకు ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విద్య కొనసాగించేందుకు సహకారం అందించిన రహిమోద్దిన్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.

## బంజారా సంస్కృతి సంప్రదాయాలకు, కట్టు బొట్టు కు ప్రతీకైనా తీజ్ పండగ కార్యక్రమం లో పాల్గొన్న

- ●శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాడిశ నాగరమేష్
- ●తీజ్ పండగ కార్యక్రమంలో పాల్గొన్న బాడిశ నాగ రమేష్ ని వారి
- ●సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా శాలువతో సత్కరించి ఆహ్వానించిన కుల పెద్దలు
- ●అడవి దేవతలకు తొమ్మిది రోజులు నిష్ఠ తో పూజలు చేసి
- ●పెండ్లి కానీ యువతులతో మొలకలా పండుగ నిర్వహణ







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 27( పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం బాలాజినగర్ గ్రామం లో నిర్వహిస్తున్న తీజ్ పండగ కార్యక్రమంకు గోవిందరావు పేట మండల మాజీ అధ్యక్షుల లకావత్ నర్సింహా నాయక్ కుల పెద్దలు ఆహ్వానించగా వారి ఆహ్వానం మేరకు బాలాజీ నగర్ గ్రామం కు విచ్చేసి తీజ్ పండగ కార్యక్రమం లో పాల్గొని వారి ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ ఈ కార్యక్రమం లో మండలమాజీ అధ్యక్షులు లకావత్ నర్సింహా నాయక్,గ్రామ పెద్ద మనుసులు భూక్యా స్వామి నాయక్,మీటు నాయక్, సర్పంచ్ మాలోత్ గాంధీ, ఉప సర్పంచ్ అజ్మీరా శాంత నరసింహ, అజ్మీర సారయ్య, భూక్య సారయ్య గణేష్ లాల్ కేవపురం సింగ్, పాలిత్య బాలు, భూక్య రాజు , జిల్లా నాయకులు మాటూరి ఏడుకొండలు, మంచర్ల నాగేశ్వరావు, బట్ట నాగేంద్ర బాబు, మంగపేట వివిధ గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, కొమరం పుల్లారావు, మునిగిల సాంబుల్, రూప భద్రయ్య , మండల నాయకులు మహేష్, ని ట్ట బన్ను, సంతోష్, ఇందార రమేష్, నవీన్, బట్ట పురుషోత్తం, నెట్టిపోయిన సాయికిరణ్ సోషల్ మీడియా వారియర్ మునిగిల నరేష్ పాల్గొన్నారు



## సోదర భావానికి ప్రతీక రాఖీ పండుగ.

- ●రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.
- ●జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టిన
- ●రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క











**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 27(పీపుల్స్ న్యూస్)**

రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, జి. సంపత్ రావులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.
గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రాఖీ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఆత్మీయత.. సోదరభావానికి ప్రతీకగా రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్ సభ్యులు

**బాలానగర్ ఆగస్టు 28 ( పీపుల్స్ న్యూస్)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలానగర్‌లోని బ్రహ్మకుమారీస్ (ఓం శాంతి సంస్థ) సభ్యులు ఆత్మీయంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ బాలానగర్ శాఖకు చెందిన సభ్యులు బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కార్యాలయానికి విచ్చేసి ఆయనకు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, బాధ్యతలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని, పరస్పర ప్రేమ, గౌరవం, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ (ఓం శాంతి సంస్థ) ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో శాంతి, ప్రేమ,



సోదరభావం, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేందుకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఆవుల రవీందర్ రెడ్డి కొనియాడారు. సమాజంలో ప్రశాంతత, పరస్పర గౌరవం, మానవతా విలువలు మరింత బలపడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో ఒత్తిళ్లు, విభేదాలు పెరుగుతున్న నేపథ్యంలో శాంతి, ప్రేమ, సహనం, సోదరభావం వంటి విలువలను ప్రజల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో సమాజ సేవకు బ్రహ్మకుమారీస్ సంస్థ చేస్తున్న కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ బాలానగర్ శాఖ ఓం శాంతి సిస్టర్ మాధవి, సుధాకర్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమం సోదరభావం, ప్రేమ, శాంతి సందేశాన్ని చాటిచెప్పింది.

# ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా కృషి చేయాలి.

● ఆరు నెలల్లో రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి.

● అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.

● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.









వెనుకబడిన ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా అధికారులు చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల, రహదారులు--భవనాలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ నీటిసరఫరా, జాతీయ రహదారులు, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, తెలంగాణ వైద్య సేవలు--మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, విద్యా--సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, పర్యాటక శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులను శాఖలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టాల్సిన నూతన అభివృద్ధి పనులను గుర్తించి, సంబంధిత ప్రాజెక్టులకు సమగ్ర అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతికి సంబంధించిన వివరాలను శాఖలవారీగా నమోదు చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, పనులను సకాలంలో పూర్తి చేయని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నిరంతరం రామప్ప సరస్సుకు తరలించే సాధ్యాసాధ్యాలను వెంటనే పరిశీలించాలని సూచించారు. రామప్ప సరస్సు నుంచి ములుగు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లకు నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలను రూపొందించాలన్నారు. రామప్ప ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతోపాటు నూతన పర్యాటక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మేడారం జాతర ప్రాంతంలో జంపన్నవాగు సుందరీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. మేడారంలో నూతనంగా నిర్మించనున్న అతిథిగృహాన్ని రెడ్డిగూడెం ప్రాంతంలోని గుట్టపై నిర్మించే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేడారం రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కర ఘాట్ వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో కొనసాగుతున్న రహదారుల అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియం నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మల్లూరు ప్రాంతంలో నూతన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల, నర్సింగ్ కళాశాలతోపాటు జిల్లాలో కొనసాగుతున్న ఇతర భవన నిర్మాణ పనులను నిర్ణీత సమయంలో, నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు విధి నిర్వహణను బాధ్యతగా భావిస్తూ ఉత్తమ పనితీరుతో ప్రజల ప్రశంసలు పొందాలని మంత్రి సూచించారు. అనంతరం మంత్రి సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాల భవ నాల నిర్మాణ పురోగతిపై సమీక్షించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. గోదావరి జలాలు ఈ ప్రాంతం నుంచి అనేక ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ, స్థానికంగా సాగునీటి సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రామప్ప--లక్నవరం అనుసంధాన పనులు, పొట్లాపూర్ ఎత్తిపోతల పథకం, రామచంద్రాపురం--మల్లంపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న, చేపట్టబోయే పనుల పురోగతితోపాటు వాటికి అవసరమైన భూసేకరణ ప్రక్రియపై సమీక్షించినట్లు తెలిపారు. రామప్ప సరస్సును నింపడం వల్ల పరిసర ప్రాంతాల్లోని భూములు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో అవసరమైన భూసేకరణ చేపట్టి, బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో అవసరమైన ఘాట్ల నిర్మాణంతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని సూచించినట్లు వెల్లడించారు. కొన్ని కార్యాలయాల్లో అధికారులు సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు నిర్ణీత సమయానికి విధులకు హాజరుకావాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సర్పంచి బొడ్డు భాస్కర్ సాయం



**రాజాపేట ఆగస్టు 27**

రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన గజం శ్రీనివాసు అనారోగ్యంతో మృతి చెందగా గురువారం కుటుంబానికి కుర్రారం గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్ 5000/- రూపాయల ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రావి కొండల్ రెడ్డి , పాల సొసైటీ చైర్మన్ పెట్టపర్తి రాజిరెడ్డి, కోపరేటివ్ మాజీ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, గజం చంద్రయ్య,గజం భాస్కర్, గజం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

కంటతడి పెట్టిస్తున్న యూరియా కొరత

# రైతులకు తప్పని తిప్పలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/ఆగస్టు 27**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన యాపుతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు యూరియా స్టాక్ వివరాలు ఈ యాప్ లో అప్లోడ్ చేసిన ఐదు పది నిమిషాల్లో నోస్టాక్ అని చూపించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సర్వర్ డౌన్ కావడం ఓటీపీ సకాలంలో రాకపోవడం వల్ల వ్యవసాయ పనులు వదులుకొని ఫోన్లు పట్టుకొని కూర్చోవలసి వస్తుందని. ఈ ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఇంతకుముందులా సొసైటీ ద్వారా ఎరువులు అందించాలని డిమాండ్ చేస్తున్నారు పంట వేసిన 20 రోజుల్లోపు యూరియా చల్లాల్సి ఉండగా 45 రోజులైనా యూరియా చల్లకపోవడంతో పంట నష్టం జరుగుతుందని. ఫర్టిలైజర్ షాపుల్లో ఇతర ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి కానీ యూరియాను అందుబాటులోకి తేలేకపోతున్నారని రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు ఇలాగే కొనసాగితే రైతులు రాస్తారోకో ధర్నాలు చేయడం తప్పదని అంటున్నారు

# సౌమ్య విద్యా మందిర్ లో రక్షాబంధన్ వేడుకలు:



**చిట్యాల ఆగస్టు 27**

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఉన్న సౌమ్య విద్యామందిర్ (ఎస్వీఎం) పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సహచర విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బొడిగె విజయ్‌కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో రక్షాబంధన్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, బాధ్యతలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు మానవీయ విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకుంటూ స్నేహభావంతో మెలగాలని, చిన్నతనం నుంచే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, గంధమల్ల చర్విత, రేగులగడ్డ ప్రశాంతి పాల్గొన్నారు.

# బంజరుపల్లి నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క







**ములుగు జిల్లా, ప్రతినిధి ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)**

ములుగు మండలంలో నూతనంగా ఏర్పాటైన బంజరుపల్లి గ్రామపంచాయతీకి ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన నూతన కార్యాలయ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా పనిచేయాలని, గ్రామస్తుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుతో స్థానికంగా పరిపాలన మరింత సులభతరం అవుతుందని, గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ రవాణా శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం...!

**జనగామ, ఆగస్టు 27**

జనగామ జిల్లా కేంద్రంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా... గురువారం రోజున రవాణా శాఖ జనగామ వారి ఆధ్వర్యంలో... వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ స్కూలు పిల్లలతో కలిసి... జనగామ డిటిఓ ఎమ్మార్ శిల్ప మొక్కలు... విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రవాణా శాఖ ఏఎంవిఐలు శ్వేత, నవిత, కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డులు శ్రీనివాస్, మూర్తి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలి



**వరంగల్, :** కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించాలని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవరెడ్డి సూచించారు. గురువారం శరత్ మ్యాక్స్ విజన్ ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్‌తో కలిసి తిప్పర్తి రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేత్ర సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, చూపులో ఏ చిన్న మార్పు కనిపించినా వెంటనే అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులను సంప్రదించాలని సూచించారు. మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ మాట్లాడుతూ.. భక్తులు తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందితే చూపు సమస్యలను నివారించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సాయిబాబా మందిరంలో భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్రమం తప్పకుండా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మందిర ధర్మకర్త, పీఆర్వో నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. భక్తులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది సాయి వినయ్, నందిని, స్వప్న, ప్రముఖ యూట్యూబర్ రాఘవరెడ్డి సతీమణి రమాదేవి, మందిర సిబ్బంది రాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణ స్థాపనే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీల ప్రధాన లక్ష్యం

**వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్**

**ఖమ్మం/వరంగల్ /ఆగస్ట్ 27/(పీపుల్స్ న్యూస్ )**

సమ సమాజ నిర్మాణ స్థాపనే ప్రధాన లక్ష్యంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ ల ఆశయ సాధనగా కొనసాగుతున్నాయని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ల వరంగల్ జిల్లా ఇంచార్జ్ జ్ వంగూరి ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు నల్లబెల్లి మండల కేంద్రంలోనూ పలు గ్రామాలలో ఆయన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీల నిర్మాణం కోసం విస్తృతంగా పర్యటిస్తూ నల్లబెల్లి మండల కేంద్రంలోనూ గుండ్లపాడు గ్రామంలో మండల ఇన్చార్జి ఇసంపల్లి రాజు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మాజీ మండల అధ్యక్షులు పరికరత్నం మాదిగ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాలలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని సమస్త వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం దక్కాలని అదేవిధంగా భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హక్కులను పారదర్శకంగా అందరికీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వారికి సాధించి పెట్టడమే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీల ప్రధాన లక్ష్యమని ఆయన తెలియజేసినారు గౌతమ బుద్ధ మరియు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే అశోక సామ్రాట్ సంతు రవిదాస్ సంత్ గురుదాస్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఆ మహానీయులు కలలు కన్న సమసమాజ నిర్మాణ స్థాపన కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా సహకరించాలని ఆ విధంగా సహకరించిన నాడే ఆ మహానుభావులు కలలు కన్నా సమ సమాజ నిర్మాణ స్థాపన జరగటానికి వీలుందని ఆనందరావు మాదిగ తెలియజేసినారు సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాతీయస్థాయి మాదిగ రిజర్వేషన్ పోరాట



సమితి మరియు మహాజన సోషలిస్ట్ పార్టీల మండల అధ్యక్షులు అధికార ప్రతినిధుల జాతీయ స్థాయి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చినారు జిల్లా పరిధిలోని అన్ని మండలాల నుండి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అధికార ప్రతినిధులు ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు అధికార ప్రతినిధులు మరియు మండల కమిటీల భాగస్వాములు ఈ జాతీయ స్థాయి సమావేశాలకి నల్ల పాయింటు తెల్లచొక్కా మాత్రమే ధరించి క్రమ పద్ధతిలో క్రమశిక్షణతో ఆ జాతీయ సమావేశాలకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చినారు ఎంతో క్రమశిక్షణతో నిర్వహించే ఈ జాతీయస్థాయి సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లా పరిధిలోని నియోజకవర్గ ఇన్చార్జిలు మరియు మండల ఇన్చార్జిలు కొ ఇన్చార్జిలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశించిన క్రమశిక్షణ పద్ధతులను పాటిస్తూ ఈ జాతీయ స్థాయి మహాసభకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చినారు ఈ సమావేశాలలో పరికి చిరంజీవి బట్ల ప్రతాప్ పి భాస్కర్ ఎన్ చిరంజీవి బి నాగరాజు బైరుపాక మధు కల్లేపల్లి చిరంజీవి బి రాజు గన్నారపు రవి కల్లేపల్లి రాకేష్ కల్లేపల్లి ఐలయ్య గన్నారపు సదయ్య కనకం శ్రీకాంత్ కనకం భాస్కర్ కనకం రవిచంద్ర కోడూరి ప్రదీప్ మామిడి వేణు కనకం భరత్ సాంబ మాస సమ్మక్క పోషవ్వ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**మల్లంపల్లి ఆగస్టు 27 :** గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మహమ్మద్ గౌస్ పల్లి గ్రామ సర్పంచ్ పసుల కార్తీక్ అన్నారు. మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి సీతక్క మంజూరు చేసిన సీఆర్ఆర్ గ్రాంట్ నిధులు రూ.45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను గురువారం సర్పంచ్ పసుల కార్తీక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఆర్ఆర్ నిధులతో గ్రామంలోని ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, పనులు పూర్తయితే గ్రామంలోని రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముంజల కుమార్ స్వామి, ఉపసర్పంచ్ చింతనిప్పుల రఘు, వార్డు సభ్యులు గాజుల సునీత, నాయకులు మంద రవి, కనుకం రవి, రజినీకర్ రెడ్డి, రొట్టె రమేష్, రాజు, రవీందర్, మహేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.

**●అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అపురూపమైన అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్.**

**●రాఖీ పండుగ విశేషాలు అన్నా చెల్లెళ్ల ప్రేమకు, రక్షణకు, విశ్వాసానికి ప్రత్యేకం.**



పీపుల్స్ న్యూస్ ములుగు జిల్లా ప్రతినిధి మామిండ్ల సంపత్ గౌడ్ మాట్లాడుతూ, అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అపురూపమైనఅనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ విశేషాలు అన్నా చెల్లెళ్ల ప్రేమకు, రక్షణకు, విశ్వాసానికి ప్రతీకగా ఈ పండుగనుజరుపుకుంటారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ శుక్రవారం ఆగస్టు 28, 2026 రోజున ప్రజలు ఎంతో ఉత్సాహంగా రాఖీ పండుగను జరుపు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ పీపుల్స్ న్యూస్ రిపోర్టర్ జిల్లా ప్రతినిధి మామిండ్ల సంపత్ గౌడ్ రాఖీ పండుగ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఇందిరమ్మ కాలనీలో ఘనంగా గోర్ బంజారా తీజ్ ఉత్సవాలు



**హనుమకొండ, ఆగస్టు 27:** గోర్ బంజారా తీజ్ ఉత్సవాలు గ్రేటర్ వరంగల్ 49వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం ఘనంగా నిర్వహించారు. బంజారా సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్ దంపతులు మహిళలు, యువత, కాలనీ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీజ్ పండుగ విశిష్టతను వివరించారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నారాయణగిరి శ్రీనాథ్, బోడ రాము, గుగులోత్ కిషన్, మాలోత్ వెంకటేష్, గుగులోతు శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటును కాపాడే బాధ్యత బీఎల్ఏలదే

**వరంగల్ , ఆగస్టు 27 :** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించింది. పీసీసీ నుంచి వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా విచ్చేసిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకో లేకర్ లక్ష్మీ శ్రీనివాస్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి పోలింగ్ బూత్‌ను సందర్శిస్తూ ఓటరు జాబితాలోని అనామలీస్, షిఫ్టింగ్ ఓట్లను పరిశీలించాలని సూచించారు. అర్హత కలిగిన కొత్త ఓటర్లను గుర్తించి వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించేలా ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు సూచించారు. ఇందులో భాగంగా 18వ, 19వ, 26వ, 27వ డివిజన్ల పరిధిలోని అబ్బనికుంట, క్రిస్టియన్ కాలనీ, యాకూబ్‌పురా, ఓ సిటీ, గిర్మాజీపేట్, వివేకానంద కాలేజ్, కాశిబుగ్గ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లను సందర్శించారు. అనామలీస్, షిఫ్టింగ్ ఓటర్లు, కొత్తగా నమోదు చేసుకోవాల్సిన ఓటర్ల వివరాలపై నాయకులు, బీఎల్ఏలతో చర్చించారు. ప్రతి బూత్‌లో ఓట్లు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందని, ప్రతి ఓటును కాపాడేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వాస్కుల బాబు, బాల్నే సురేష్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జన్ను వివేక్,



దాసరి రాజేష్, ఎస్ఐఆర్ డివిజన్ ఇన్‌చార్జిలు సందెల లాజర్, జక్కం ప్రవీణ్, దుదని మంజిత్ సింగ్, కాంగ్రెస్ నాయకులు బైరపాక డేవిడ్ రాజ్, పోగుల అశోక్, సర్దార్ జస్వీర్ సింగ్, గూడ శారద, గోవర్ధన్, కొండమీది సదానందం, బల్ల సదానందం, ఎస్కే ఇస్మాయిల్, దౌడు నాగరాజ్, బీఎల్‌వోలు, డివిజన్ల ఎస్ఐఆర్ ఇన్‌చార్జిలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- మల్కాపూర్‌లో పోస్టర్ల విడుదల చేసిన రైతు కూలీ సంఘం నాయకులు**




**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రామగుండం మండలం మల్కాపూర్ గ్రామంలో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకుడు మేరుగు చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ఇవ్వకపోగా, విదేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏ) కుదుర్చుకోవడంతో స్థానిక పంటల ధరలు పడిపోతున్నాయని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచిర్యాల మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ మహాసభలకు రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గుండు రాజయ్య, ఐ. రాజేశం, రైతులు గుండు రవి, సన్నీ, పెసరి భూమయ్య, బరిగెల శ్రీను, ఊరుకొండ శంకర్ పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**- సాంప్రదాయమైన పండుగ రక్షాబంధన్**
**- సోదర సోదరీమణులకు ఈ పండగ ప్రత్యేకం**
**: ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, 27 ఆగస్టు :** భారతదేశం పండుగలకు నిలయమని మరియు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకాని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ముందస్తు రక్షాబంధన్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో రక్షాబంధన్ పండుగకు ప్రత్యేకత ఉన్నదనిమతసామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలుపుతూ సోదర భావాన్ని సైతం పెంపొందిస్తుందని తద్వారా అభివృద్ధి చేరవేగంగా జరుగుతుందని వారు చెప్పారు. సోదరులు సోదరీమణులకు అండగా నిలుస్తామని ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తారని ఇది గొప్ప సాంప్రదాయమని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ప్రేమ నమ్మకం, బాధ్యత అనురాగం మరియు కుటుంబం బంధాలకు ప్రత్యేకమైనదని అని తెలుపుతూ భారతీయ సంప్రదాయాలు విలువలు మరియు కుటుంబం సంబంధాల గొప్పతనాన్ని చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో సోదర భావాన్ని పరస్పద గౌరవాన్ని పెంపొందిస్తూందని చెప్పారువేడుకలలోభాగంగావిద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగానృత్యప్రదర్శనలు ఆలోచింపచేసాయి. అన్నయ్య నా అన్నయ్య, అన్నా చెల్లెల అనుబంధం తదితర నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాలలోని అన్నదమ్ములు –అక్క చెల్లెలు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డులో రామగుండం 'మార్షల్' సిస్టర్స్





CERTIFICATE
HEMLATA MAJHI
took part in a
GUINNESS WORLD RECORDS ™ title
The largest karate display consists of 1,212 participants and was achieved by Vision Martial Arts Academy and J.R. International Taekwondo Academy (both India) in Hyderabad, Telangana, India on 26 April 2026
OFFICIALLY AMAZING™
WWW.GUINNESSWORLDRECORDS.COM




**ఎన్టీపీసీ (రామగుండం) ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)** కరాటేలో అద్భుత ప్రతిభ చాటుతూ ఎన్టీపీసీ రామగుండానికి చెందిన అక్కాచెల్లెళ్లు హేమలత మాజి, కీర్తి మాజి గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కించుకున్నారు.హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జపాన్ ఇంటర్నేషనల్ టెక్ మెంటో అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జీడబ్ల్యూఆర్ (GWR) కోసం ప్రత్యేక కరాటే ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వీరు చూపిన అత్యుత్తమ ప్రతిభకు గాను గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రమాణపత్రాలను అందుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ప్రస్తుతం వీరిద్దరూ రామగుండం ఎన్టీపీసీ పీఈటీఎస్‌లోని సివిల్ కెర్ హైస్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నారు. చిన్నతనంలోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఈ 'మార్షల్' అక్కాచెల్లెళ్లను కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఎన్టీపీసీ అధికారులు తీవ్రంగా అభినందించారు. వీరు భవిష్యత్తులో కరాటేలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఖాకీకి రాఖీ బంధం.. పోలీస్ స్టేషన్‌లో ఆప్యాయతల వేడుక

**ఎస్ఐ సందీప్ కుమార్‌కు రాఖీ కట్టిన మహిళా కానిస్టేబుల్**
**మంథని పోలీస్ స్టేషన్‌లో సందడిగా రక్షాబంధన్ వేడుకలు**




**మంథని, 27ఆగస్టు** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినాన్ని మంథని పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ ఎస్ఐ సందీప్ కుమార్‌కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహించే పోలీసు కుటుంబంలో రక్షాబంధన్ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా కానిస్టేబుల్ ప్రేమాభిమానాలకు ప్రతీకగా రాఖీ కట్టగా, ఎస్ఐ సందీప్ కుమార్ సోదరభావాన్ని పంచుకుంటూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ఒకే కుటుంబంలా పనిచేస్తున్న పోలీసు సిబ్బంది కలిసి రక్షాబంధన్ వేడుకలను జరుపుకోవడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోలీసు కుటుంబంలో పరస్పర ఆప్యాయత, అనుబంధాలు, సోదరభావం మరింత బలపడాలనే సందేశాన్ని వేడుకలు చాటిచెప్పాయి.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య గౌడ్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సహచరీలతో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలు





**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)** రక్షాబంధన్ సందర్భంగా మల్కాజిగిరి డీసీపీ బేగంపేట్ డివిజన్





పోలీసు సిబ్బందితో కలిసి సహచరీలతో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహచరీలు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. అనంతరం పోలీసు సిబ్బంది సహచరీలకు బహుమతులు, స్వీట్లు అందజేసి గౌరవం, అభిమానం వ్యక్తం చేశారు. పరస్పర ఆప్యాయత, సోదరభావానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుక ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది.పోలీసులు––ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పోలీసు సిబ్బంది సామాజిక అనుబంధానికి ప్రాధాన్యత నిచ్చేలా ఈ కార్యక్రమం నిర్వహించారు. రక్షాబంధన్ సందర్భం గా నిర్వహించిన ఈ ఆత్మీయ వేడుక పోలీసు సిబ్బంది, సహచరీల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింతగా చాటిచెప్పింది.

# అన్నా.. నీ అనురాగం

అన్నాచెల్లెళ్ల ఆత్మీయనురాగాలకు వేదికగా రక్షాబంధన్ నిలుస్తుంది. పురాణాల్లో కూడా రక్షాబంధన్ ప్రస్తావన ఉంది. కుటుంబ బంధాలను పెంచేందుకు, మానవ సంబంధాలను మరింత పటిష్టం చేసేందుకు ఎంతో ఉపయోగపడే పండుగ రాఖీ. మనుషుల్లో ప్రేమ, ఆప్యాయత, మమతలను పరిమళింపజేయడానికి వచ్చిన పండుగ రక్షాబంధన్. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అతివలు తమ సోదరులకు రాఖీ కట్టే రక్షాబంధన్ జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. ఒకప్పుడు రాఖీ పండుగ ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే వారు. క్రమేణా రాఖీ పండుగ అన్నా చెల్లెల్ల అనురాగానికి ప్రతీకగా మారి జాతీయ పండుగలాగా దేశంలోని అన్ని మారుమూల గ్రామా ల్లో సైతం జరుపుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రాలో రాఖీగా పిలిస్తే.... మహారాష్ట్ర, గోవా, గుజారాత్‌లో నార్యల్ పూర్ణిమ, ఒరిస్సాలో బ్రహ్మ పూర్ణిమ, ఉత్తరా ఖండ్‌లో జనోపున్య, మధ్యద్రేశ్, ఛత్తీస్‌ఘడ్, బీహార్‌లలో ఖజరీ పూర్ణిమగా పిలుస్తుంటారు.ఫ రాఖీ కొనుగోళ్ల సందడిరాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఏటా వందలాది కొత్త మోడల్స్ రాఖీలు మార్కెట్‌లో కనిపిస్తాయి. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో ప్రత్యేకంగా రాఖీ అమ్మకాల దుకాణాలు ఏర్పడ్డాయి. ఒక్కో రాఖీ ఒక్కో ప్రత్యేకతతో ఆకర్షిస్తు న్నాయి. రాఖీలు రూ 20 నుంచి రూ 1500 వరకు ఉన్నాయి. వెండి, బంగారం ఉపయోగించి చేసిన రాఖీలు ఉన్నాయి. పాత కాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు కట్టుకునే వారు. మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్లో రూ 50ల నుంచి రూ 100 విలువ చేసే పెద్ద రాఖీలు అమ్మకాలు జరుగుతున్నాయి. చిన్నపి ల్లలను ఆకర్షించే విధంగా 10 రూపాయల నుంచి 30 రూపాయల వరకు క్రికెట్, మిక్కిమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో కూడా రాఖీలు వచ్చాయి. స్టోన్ రాఖీలు రూ. 25నుంచి రూ.300ల వరకు లభిస్తు న్నాయి. 1 గ్రాముతో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి.

శుక్రవారం,
ఆగస్టు 28, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తిక్కవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 90 సైకిళ్ల పంపిణీ



**చిల్లకూరు, 27 ఆగష్టు :** గూడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, అసెంబ్లీ టైగర్, శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ గారి ఆదేశాల మేరకు, ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ గారి సూచనలతో, క్రిస్ సిటీ వారి సౌజన్యంతో చిల్లకూరు మండలంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి గారి సారథ్యంలో తిక్కవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు 90 సైకిళ్లను పంపిణీ చేశారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి, పాఠశాలకు రాకపోకలకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నాయకులు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, తొణుకు మాల మాజీ సర్పంచ్ బొమ్మిళ త్రివిక్రమ్, తిక్కవరం మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణయ్యతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**మంథని, 27 ఆగష్టు**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పురస్కరించుకుని కళాశాల సాంస్కృతిక విభాగం ,ఐక్యూఏసీ,ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా భారతీయులందరూ జరుపుకునే పండుగ రక్షాబంధన్ అని తెలిపారు.అన్నా చెల్లెళ్ల అనుబంధంతో పాటు ఆప్యాయత, ఐక్యతలకు చిహ్నంగా ప్రాచీన కాలం నుండి ఈ పండుగను దేశంలో జరుపుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజలందరూ సోదరభావంతో, శాంతియుతంగా ఈ వేడుకను జరుపుకోవాలని కోరారు."నేను నీకు రక్ష,నీవు నాకు రక్ష, మనం దేశానికి రక్ష" అనే భావనతో మెలగాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యానిలు కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్నాటి కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, కళాశాల సాంస్కృతిక విభాగం ఇన్చార్జి రామకృష్ణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్ బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు ట్రాన్స్ఫార్మర్ల చోరీ మూడు లక్షలకు పైన నష్టం

**పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన విద్యుత్ అధికారి : ఏ ఈ నరసన్న**
**దొంగతనానికి కారణం అధికారుల అలసత్వం అంటున్న వెంకటపతి రాజు**






**కౌతాళం, 27 ఆగష్టు :** స్థానిక కౌతాళం మండలం లోని ఎరిగేరి గ్రామంలో ఉన్నటువంటి వైయస్సార్ కాలనీ నందు మూడు ట్రాన్స్ఫార్మర్లు దొంగలిం చబడ్డాయికౌతాళం టిడిపి మండల నాయకులు వెంకటప౯తి రాజు మాట్లాడుతూ అధికా రులకు పలుమార్లు తెలిపిన అలసత్వం వహించారని వృధాగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను కౌతాళంలో ఉన్నటువంటి హనుమాన్ నగర్ వైయస్సార్ కాలనీ నందు ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ స్తంభాల కొరత ఉన్నందున అటువంటి దగ్గర కనెక్షన్స్ ఇవ్వమని కోరగా అధికారులు పట్టించుకోలేదని అన్నారు.ఇలా ప్రభుత్వ సొమ్మును వృధా చేయడం ఎంతవరకు సమంజసం ఇలాంటి నిర్లక్ష్య అధికారులను తల వాళ్ళ పద్ధతి మార్చుకోమని మీడియా ముఖ్యంగా తెలియజేశారు.ఈ విషయంపై విద్యుత్ ఏఈ నరసన్న మాట్లాడుతూ కౌతాలం మండలం ఎరిగేరి గ్రామమునందు జగనన్న కాలనీలో మూడు 25 కే వి ఏ ట్రాన్స్ఫార్మర్లు నిన్నటి రోజున అనగా 26 తేది 2026 గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది.వాటి విలువ సుమారు మూడు లక్షల దాకా ఉంటుంది.ఈ విషయంపై కౌతాళం పోలీస్ స్టేషన్ నందు విద్యుత్ అధికారి ఏఈ నరసన్న ఫిర్యాదు చేయడం జరిగిందని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది. దొంగలించిన వాటిని రికవరీ చేయవలసిందిగా పోలీసు వారిని కోరడం జరిగింది. పోలీసు వారు వెంటనే స్పందించి విచారణ చేపట్టారని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఎక్కడపడితే అక్కడ కనెక్షన్ ఇవ్వడానికి కుదరదని దానికంటూ ఒక ప్రాసెస్ ఉంటుందని ఎక్కడైతే ట్రాన్స్ఫార్మర్ల కొరత ఉందో అక్కడ ఒక ఎస్టిమేషన్ వేసి పై అధికారులకు నివేదిక పంపిన తర్వాత వారి ఆదేశాల మేరకు మాత్రమే చేయగలమని ఇందులో మాది ఎటువంటి తప్పు లేదని పత్రికాముఖంగా తెలియజేశారు.

# రూ.7.5 లక్షల గుట్కా పట్టివేత.. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల చేతికి నిందితుడు






**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ నిషేధిత గుట్కాను భారీగా అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.7.5 లక్షల విలువైన 2,500 కిలోల గుట్కా, ఐషర్ డీసీఎం వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 26న రాత్రి 8 గంటల సమయంలో మైలార్‌దేవ్‌పల్లిలోని +వీ= పార్కింగ్ ఏరియాలో గుట్కా లోడ్‌తో డీసీఎం వాహనం ఉన్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని వీఎ-10-ఱు-4563 నంబర్ గల ఐషర్ డీసీఎం వాహనాన్ని తనిఖీ చేశారు.తనిఖీల్లో ఒక్కొక్కటి 50 కేజీల బరువున్న 50 గుట్కా బస్తాలు గుర్తించారు. మొత్తం 2,500 కేజీల గుట్కాను స్వాధీనం చేసుకుని, వాహన డ్రైవర్ లిఅన్వర్ మన్సూర్ సయ్యద్ (40)లిను అదుపులోకి తీసుకున్నారు. అతను మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా ఎరాండోలి ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో జతీ.చీశీ.724/2026, సెక్షన్ 280 దీచీూ, సెక్షన్ 20(2) జుూూూ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ూ. శ్రీనివాస్ ఖూూ, చంద్రాయణగుట్ట ఏసీపీ చూ. సుధాకర్ పర్యవేక్షణలో మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ జష్ట. శ్రీనివాస్ మరియు సిబ్బంది ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు.నిషేధిత గుట్కా అక్రమ రవాణాపై నిఘా కొనసాగిస్తామని, అక్రమంగా గుట్కా సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# రాజేంద్రనగర్ హత్య కేసు ఛేదన.. ఇద్దరు నిందితుల అరెస్ట్

**- సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్ )**
రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన నాగేంద్ర మాఝీ (23) హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేసులో ప్రమేయం ఉన్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో 17 ఏళ్ల చట్టపరమైన వివాదంలో ఉన్న బాలుడు (జజూ) కూడా ఉన్నాడు. నిందితుల నుంచి హోండా యాక్టివా ద్విచక్రవాహనం, మృతుడి మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేపాల్‌కు చెందిన నాగేంద్ర మాఝీ అత్తాపూర్‌లోని చాప్‌స్టిక్ హోటల్‌లో చైనీస్ కుక్‌గా పనిచేస్తూ రాజేంద్రనగర్ జనచైతన్య ఫేజ్-1లో నివసిస్తున్నాడు. ఆగస్టు 24న రాత్రి సుమారు 11 గంటలకు సిగరెట్ తాగేందుకు బయటకు వెళ్తున్నానని భార్య చంద్ర బుధకు చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా మొబైల్ స్విచ్‌ఆఫ్‌లో ఉన్నట్లు గుర్తించారు.ఆగస్టు 25న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో భార్య పరిసర ప్రాంతాల్లో వెతకగా ప్రణవ విల్లాస్ సమీపంలో నాగేంద్ర మాఝీ తీవ్ర గాయాలతో మృతి చెంది కనిపించాడు. అతని మొబైల్ ఫోన్ కూడా కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు జతీ.చీశీ.994/2026, సెక్షన్ 103 1), 309(6) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**సీసీటీవీతో చిక్కిన నిందితులు**
కేసు దర్యాప్తులో భాగంగా ఘటన జరిగిన ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుల కదలికలను గుర్తించారు.దర్యాప్తులో నిందితులు నాగేంద్ర మాఝీపై దాడి చేసి హత్య చేసిన అనంతరం అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను తీసుకుని యాక్టివా వాహనంపై పరారైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో చోరీకి సంబంధించిన సెక్షన్ 309(6) దీచీూను కేసులో చేర్చారు.

**ఇద్దరి అరెస్ట్.. సొత్తు స్వాధీనం**
ఈ కేసులో లిమహమ్మద్ సుఫియాన్ సోహిల్ ఫరాష్ (21)లితో పాటు 17 ఏళ్ల జజూను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నేరానికి ఉపయోగించినట్లు పేర్కొన్న హోండా యాక్టివా ద్విచక్రవాహనం, మృతుడి మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు.రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ూ. శ్రీనివాస్ ఖూూ, ఏసీపీ ు. శ్రీనివాస్ పర్యవేక్షణలో రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ =. వెంకటేష్ మరియు సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు చేపట్టి కేసును విజయవంతంగా ఛేదించారు.

# నకిలీ వైద్యుల ఉచ్చులో పడకండి.. అప్రమత్తంగా ఉండండి: సీపీ సజ్జనార్

**- 12 మంది నకిలీ వైద్యుల గుర్తింపు..**
**ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన**

**హైదరాబాద్ కమిషనరేట్, ఎ ఆగస్టు 27:**
వైద్యం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సూచించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు.నగరంలో ఇప్పటికే 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు సీపీ తెలిపారు. ఎలాంటి వైద్య విద్యార్హతలు, కనీస వైద్య పరిజ్ఞానం లేని కొందరు వ్యక్తులు వైద్యులుగా చలామణి అవుతూ ప్రజలకు చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు.నకిలీ వైద్యులు రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, మధుమేహం మందులతో పాటు విచక్షణారహితంగా ఇంజెక్షన్లు, సెలైన్లు ఇస్తూ వారి ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవగాహన లేకుండా రోజుల తరబడి మందులు వినియోగించాలని సూచించడం వల్ల



ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.

**క్లినిక్‌కు వెళ్లే ముందు వివరాలు పరిశీలించాలి**
చికిత్స కోసం క్లినిక్ లేదా ఆసుపత్రికి వెళ్లే ముందు అక్కడ జిల్లా వైద్యారోగ్య శాఖ (ఐవీసూ) జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించారా లేదా పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా వైద్యుల బోర్డుపై వారి పేరు, విద్యార్హతలతో పాటు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (యావీజ) రిజిస్ట్రేషన్ నంబర్ ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు.వైద్యుడి అర్హతలపై సందేహం ఉంటే onlinetsmc.in yîuÙ™dÕ{ÙýË" Doctor Searchý పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్ నమోదు చేసి వివరాలను సరిచూసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలు అందుబాటులో లేకపోతే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**అనుమానం ఉంటే రెండో అభిప్రాయం తప్పనిసరి**
చికిత్స విధానం, మందుల వినియోగం లేదా క్లినిక్ సిబ్బంది వ్యవహారంపై అనుమానం కలిగితే అర్హత కలిగిన మరో వైద్య నిపుణుడిని సంప్రదించి ావవఓశీఅ ాజూఱఅఱశీఅ తీసుకోవాలని సీపీ సూచించారు.ఎక్కడైనా నకిలీ వైద్యులు చలామణి అవుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్ 112కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల అప్రమత్తతతో నకిలీ వైద్యుల మోసాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు అమాయకుల ప్రాణాలను కాపాడవచ్చని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు."ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే నకిలీ వైద్యులపై కఠిన చర్యలు కొనసాగుతాయి. ప్రజలు చికిత్స పొందే ముందు వైద్యుల అర్హతలు, రిజిస్ట్రేషన్ వివరాలను తప్పనిసరిగా నిర్ధారించుకోవాలి" అని సీపీ సూచించారు.

# ఇజ్జత్‌నగర్‌లో మహిళ మృతి.. ఉరేసుకున్న స్థితిలో గుర్తింపు

**- భర్త నైట్ డ్యూటీకి వెళ్లిన సమయంలో ఘటన..**
**డయల్-112కు సమాచారం**

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)**
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామం ఇజ్జత్‌నగర్‌లో ఓ మహిళ ఇంట్లో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. సునీతా నాయక్ అలియాస్ సోనీ (32) ఇంట్లో ఉరేసుకున్న స్థితిలో మృతి చెంది కనిపించింది.పోలీసుల వివరాల ప్రకారం.. ఇజ్జత్‌నగర్‌లోని ఓ ఇంట్లో సునీతా నాయక్ తన భర్త ధర్మేంద్ర కుమార్‌తో కలిసి సుమారు ఆరేళ్లుగా నివసిస్తోంది. వీరికి సుమారు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. సునీతకు ఇది రెండో వివాహమని, వారికి సంతానం లేదని పోలీసులు తెలిపారు.ఆగస్టు 26న రాత్రి సుమారు 9 గంటలకు భర్త ధర్మేంద్ర కుమార్ మాదాపూర్‌లోని ఐటీ రహేజా పార్క్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నందున నైట్ డ్యూటీకి వెళ్లాడు. మరుసటి రోజు మధ్యాహ్నం సుమారు 12:32 గంటలకు ఇంటి యజమాని భారతి భర్తకు ఫోన్ చేసి సునీత తలుపు తీయడం లేదని, ఫోన్ చేసినా స్పందించడం లేదని సమాచారం ఇచ్చింది.దీంతో వెంటనే ఇంటికి చేరుకున్న ధర్మేంద్ర కుమార్.. ఇంటి యజమాని, మరో ఇద్దరితో కలిసి తలుపు తెరిచి లోపలికి వెళ్లారు. బెడ్‌రూమ్‌లో సునీత చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్న స్థితిలో కనిపించగా, అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.ఈ ఘటనపై ఆగస్టు 27న మధ్యాహ్నం సుమారు 12:50 గంటలకు డయల్-112కు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటన సమయంలో ఇంట్లో మరెవరూ లేరని ప్రాథమిక వివరాల్లో వెల్లడైంది.మహిళ మృతికి గల పూర్తి కారణాలు, పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని తదుపరి వైద్య పరీక్షల నిమిత్తం తరలించే చర్యలు చేపట్టారు.

# నకిలీ వైద్యుల ఉచ్చులో పడకండి.. అప్రమత్తంగా ఉండండి: సీపీ సజ్జనార్

### - నగరంలో 12 మంది నకిలీ వైద్యుల గుర్తింపు.. చట్టపరమైన చర్యలు

**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)** వైద్యం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటికే 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఎలాంటి వైద్య విద్యార్హతలు, కనీస వైద్య పరిజ్ఞానం లేని కొందరు వ్యక్తులు అసలైన వైద్యుల మాదిరిగా నటిస్తూ ప్రజలకు వైద్యం అందిస్తున్నారని సీపీ తెలిపారు. రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, రక్తపోటు, మధుమేహం మందులతో పాటు విచక్షణారహితంగా ఇంజెక్షన్లు, సెలైన్లు ఎక్కిస్తూ వారి ఆరోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెడుతున్నారని హెచ్చరించారు.అవగాహన లేకుండా రోజుల తరబడి మందులు వాడాలని సూచించడం వల్ల ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని సీపీ పేర్కొన్నారు. ఇలాంటి మోసగాళ్లపై పోలీసుల నిఘా, కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

**వైద్యం కోసం వెళ్లే ముందు జాగ్రత్తలు**

ప్రజలు చికిత్స కోసం క్లినిక్ లేదా ఆసుపత్రికి వెళ్లే ముందు అక్కడ జిల్లా వైద్యారోగ్య శాఖ జారీ చేసిన అధికారిక నమోదు ధ్రువీకరణ పత్రం ప్రదర్శించారా లేదా పరిశీలించాలని సూచించారు.అలాగే వైద్యుల బోర్డులపై వారి పేరు, విద్యార్హతలతో పాటు తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి కేటాయించిన నమోదు సంఖ్య తప్పనిసరిగా ఉందో లేదో పరిశీలించాలని తెలిపారు.వైద్యుల అర్హతలపై ఏమాత్రం సందేహం కలిగినా తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి అధికారిక వెబ్‌సైట్‌లోని వైద్యుల వివరాల శోధన విభాగంలో పేరు లేదా నమోదు సంఖ్యను నమోదు చేసి వివరాలను సరిచూసుకోవచ్చని సూచించారు. అక్కడ వివరాలు అందుబాటులో లేకపోతే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**అనుమానం ఉంటే మరో వైద్యుడి సలహా తీసుకోవాలి**

చికిత్స విధానం, మందుల వినియోగం లేదా వైద్య సిబ్బంది ప్రవర్తనపై అనుమానం కలిగితే అర్హత కలిగిన మరో వైద్య నిపుణుడిని సంప్రదించి రెండో వైద్య అభిప్రాయం తీసుకోవాలని సీపీ సూచించారు.ఎక్కడైనా నకిలీ వైద్యులు చలామణి అవుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 112కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల అప్రమత్తతతో నకిలీ వైద్యుల మోసాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు అమాయకుల ప్రాణాలను కాపాడవచ్చని సీపీ సజ్జనార్ తెలిపారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే నకిలీ వైద్యులపై కఠిన చర్యలు కొనసాగుతాయని, చికిత్స పొందే ముందు వైద్యుల అర్హతలు, నమోదు వివరాలను తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని సీపీ సజ్జనార్ ప్రజలకు సూచించారు.

# కాలుష్య నియంత్రణకు మొక్కలే పరిష్కారం: డీటీఓ సురేష్ కుమార్



**పెబ్బేరు, 27 ఆగస్టు** మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రవాణా అధికారి సురేష్ కుమార్ కార్యాలయ ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పులను ఎదుర్కోవాలంటే మొక్కలు నాటడమే ఏకైక మార్గమని, కార్యాలయ ఆవరణతో పాటు ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెరగడం వల్ల కాలుష్యం తగ్గి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని బిడ్డలా పెంచాలని కోరారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ఇప్పటి నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంవీఐ మేఘాగాంధీ,ఏఎంవీఐ సైదులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 34 మొబైల్ ఫోన్ల రికవరీ.. బాధితులకు అందజేత

### - రూ.5.10 లక్షల విలువైన ఫోన్లు స్వాధీనం.. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల చొరవ







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)** పోగొట్టుకున్న, దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి వాటి యజమానులకు తిరిగి అందజేయడంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు మరోసారి చొరవ చూపారు. వివిధ ఫిర్యాదులు, కేంద్ర పరికర గుర్తింపు నమోదు పోర్టల్ ద్వారా అందిన దరఖాస్తుల ఆధారంగా రూ.5.10 లక్షల విలువైన 34 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోయినట్లు, దొంగిలించబడినట్లు బాధితులు చేసిన ఫిర్యాదులపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం, దర్యాప్తు వనరులను సమర్థవంతంగా వినియోగించి వివిధ ప్రాంతాల్లో ఉన్న మొబైల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులు ఫిర్యాదుల సమయంలో అందించిన వివరాలతో సరిపోల్చి పరిశీలించారు. అనంతరం అన్ని చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి 34 మొబైల్ ఫోన్లను వాటి అసలు యజమానులకు సురక్షితంగా అప్పగించారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో రికవరీ**

మొబైల్ ఫోన్ల రికవరీలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారు. సాంకేతిక ఆధారాలను ఉపయోగించడంతో పాటు కేంద్ర పరికర గుర్తింపు నమోదు పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫోన్ల ఆచూకీని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

**ఫోన్ పోతే వెంటనే ఫిర్యాదు చేయాలి**

మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగతనానికి గురైనా ప్రజలు ఆలస్యం చేయకుండా సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. అలాగే కేంద్ర పరికర గుర్తింపు నమోదు పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను నిలిపివేయాలని కోరారు.ఫోన్ వివరాలను వెంటనే నమోదు చేయడం ద్వారా దాని వినియోగాన్ని అడ్డుకోవడంతో పాటు, పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఫోన్‌ను గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 34 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు తిరిగి అందజేయడంపై అధికారులు అభినందనలు తెలిపారు.

# ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలి.చైర్మన్



**పెబ్బేరు, 27 ఆగస్టు**

మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన వార్డు సభలకు వెళ్లి బీఎల్ఓల వద్ద ఉన్న ముసాయిదా ఓటరు జాబితాల్లో ఉన్న తప్పులను ఎలా సవరిస్తున్నారు, కొత్త ఓటర్ల నమోదు ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...రాబోయే ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితా సవరణ చాలా కీలకమన్నారు. ఓటరు జాబితాలో తప్పుల సవరణ, డబుల్ ఎంట్రీలు, మరణించిన వారి పేర్ల తొలగింపు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలు కూడా నిర్లక్ష్యం చేయకుండా వార్డు సభలను సద్వినియోగం చేసుకుని తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో సరిచూసుకోవాలని, లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంతం దయాకర్ రెడ్డి,నాయకులు రాములుయాదవ్,అసద్ తదితరులు పాల్గొన్నారు.

# గంటా మధుక్రిష్ణకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**చిల్లకూరు, 27 ఆగస్టు** : ప్రముఖ పారిశ్రామికవేత్త, పెన్వర్ కంపెనీ డైరెక్టర్ గౌరవనీయులు శ్రీ గంటా మధుక్రిష్ణ గారికి చిల్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీ దువ్వూరు రాజశేఖర్ రెడ్డి గారు మరియు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ పెనుబోలు జానకిరామిరెడ్డి గారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంటా మధుక్రిష్ణ గారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఆయనకు హృదయపూంర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు పారిశ్రామిక రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అభిలషించారు...



# గుర్తుతెలియని వ్యక్తి మృతి.. ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి

### -మూసాపేట్ శశికళ థియేటర్ వద్ద అపస్మారక స్థితిలో గుర్తింపు.. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)** మూసాపేట్‌లోని శశికళ థియేటర్ సమీపంలో చలనం లేకుండా పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువుల ఆచూకీ కోసం సనత్‌నగర్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.ఆగస్టు 23న శశికళ థియేటర్ వద్ద ఓ వ్యక్తి చలనం లేకుండా పడి ఉన్నట్లు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సదరు వ్యక్తి ఆగస్టు 27న సాయంత్రం మృతి చెందినట్లు విధుల్లో ఉన్న వైద్యులు నిర్ధారించారు. మృతుడికి మాట్లాడే సామర్థ్యం లేదని పోలీసులు తెలిపారు. అతని పేరు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తెలియకపోవడంతో గుర్తింపు కోసం పోలీసులు ప్రజల సహకారం కోరుతున్నారు.మృతుడి గురించి లేదా అతని కుటుంబ సభ్యుల ఆచూకీ తెలిసిన వారు వెంటనే సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



**సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సంప్రదింపు నంబర్లు:**
**87126802808712554131** మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత.

**ప్రగడవరం, ఆగస్టు 27**

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు డీపర్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుచ్చిబాబు డిఎస్పి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విద్యా సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, ఇప్పటినుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు దాతలు ఇచ్చిన విద్యా సామాగ్రిని ఉపయోగించుకొని చక్కటి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి చదువు చెప్పిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని అన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.



శుక్రవారం, ఆగస్టు 28, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..

**- వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి**
**- 10 వ వార్డులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి శ్రీకారం**




**వికారాబాద్, ఆగస్టు 28**
వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరిపల్లి 10వ వార్డులో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ?ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు వెంటనే బిఎల్ఓ, ఏఈఆర్ఓ లేదా ఈఆర్ఓలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 2026 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6, చనిపోయిన లేదా నకిలీ ఓటర్ల తొలగింపు కోసం ఫారం-7, చిరునామా, మొబైల్ నంబర్ లేదా ఓటరు కార్డులో సవరణల కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ?ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ జైసింహా రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, జిపిఓ సుధా, వార్డు అధికారి శ్రీకాంత్, బిఎల్ఓలు యాదమ్మ, సునంద, మాజీ కౌన్సిలర్లు రెడ్యా నాయక్, మురళిలతో పాటు అంజయ్య, బాలరాజు, కురువ శీను, భాగయ్య, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

**- ట్రాఫిక్ నిర్వహణ, ప్రమాదాలు, చలాన్లపై సమీక్ష..**
**మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**







**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ గురువారం నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పనితీరు, ట్రాఫిక్ నియంత్రణ, అమలు చర్యలు, రహదారి భద్రతకు తీసుకుంటున్న చర్యలను ఆయన సమీక్షించారు. ఈ తనిఖీలో అదనపు డీసీపీ టి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అంజనేయులుతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి బాధ్యతలు, ట్రాఫిక్ సంబంధిత విధుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

**చలాన్లు, ప్రమాదాలపై సమీక్ష**
2025--26 సంవత్సరానికి సంబంధించిన ట్రాఫిక్ చలాన్ల వివరాలు, రోడ్డు ప్రమాద కేసులు, ఇతర అమలు చర్యల గణాంకాలను పరిశీలించి గత వివరాలతో పోల్చారు. ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత పటిష్టం చేయడంతో పాటు ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరిచేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.

పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా మౌలిక వసతులునార్సింగి, పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, ప్రజా రవాణా, రహదారి మౌలిక వసతుల అభివృద్ధి అంశాలపై జాయింట్ సీపీ సమీక్షించారు. ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి జరిగేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పోలీసులు చురుకుగా భాగస్వాములై ట్రాఫిక్ సమస్యలకు ముందస్తు పరిష్కార మార్గాలను సూచించాలని తెలిపారు.

**రహదారి భద్రతపై నిరంతర పర్యవేక్షణ**
క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ నిబంధనల అమలు మరింత సమర్థవంతంగా ఉండాలని, అమలు చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. మెరుగైన ట్రాఫిక్ నియంత్రణతో పాటు వాహనదారులు, ప్రజల రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. నార్సింగి ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ, కఠిన నిబంధనల అమలు, మెరుగైన రహదారి భద్రతకు చర్యలు కొనసాగించాలని జాయింట్ సీపీ స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**పరిగి, ఆగస్టు 28**
ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 216వ బూత్ వార్డు సభ నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి భారాస (బీఆర్ఎస్) సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై, వార్డు సభలో జరుగుతున్న ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మరియు పరిరక్షించడంలో ప్రతి ఒక్క పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. ప్రక్రియపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ సక్రమంగా తనిఖీ చేసి, ఓటు హక్కును భద్రపరుచుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# అక్రమ జూదంపై అల్వాల్ పోలీసుల దాడి.. 16 మంది అరెస్ట్

**-- రూ.1.81 లక్షల నగదు, 3 కార్లు, బైక్, 16 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 27 (పీపుల్స్ న్యూస్)**
విశ్వసనీయ సమాచారం మేరకు అల్వాల్ పోలీసులు అక్రమంగా జూదం నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేసి 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. యాదమ్మనగర్‌లోని ఓ ప్రాంతంలో అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ చర్య చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. యాదమ్మనగర్‌లో కొందరు వ్యక్తులు అక్రమంగా జూదం ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో పోలీసులు వెంటనే దాడి చేసి అక్కడ ఉన్న 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూ. 1,81,100 నగదు, 3 కార్లు, ఒక ద్విచక్రవాహనం, 16 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ జూదానికి పాల్పడుతున్న వారిపై నిఘా కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిపై సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన



# పరిగి మున్సిపాలిటీలో ముసాయిదా ఓటర్ల జాబితాపై వార్డు సభలు





**పరిగి, ఆగస్టు 28**
పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 54-పరిగి నియోజకవర్గ పరిధిలోని ప్రత్యేక సమగ్ర పరిశీలన లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాపై వార్డు సభలు నిర్వహించారు. ?పరిగి మున్సిపల్ పరిధిలోని 12, 13, 16, 17, 18 వార్డులలో జరిగిన ఈ సభలలో పురపాలక చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ పాల్గొని ఓటర్ల అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని, పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న నర్సిములు, ఎఎంసి వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్ నరేష్, కో-ఆప్షన్ మెంబర్ ఆనేం ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, రాజేందర్, గణేష్, నాయకులు సర్వర్ అఫ్రోజ్, అబ్దుల్ అజ్గర్, బిఎల్ఓలు, బిఎల్ఏలు, మున్సిపల్ అధికారులు స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# కులకచర్లలో వైభవంగా "ఖేలో ఇండియా సంవాద్"

**- క్రీడల్లో రాణించి దేశానికి పేరు తేలియాడాలి..**
**ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**




**?కులకచర్ల, ఆగస్టు 28 (**
జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కులకచర్ల మండల కేంద్రంలోని కరణం పద్మావతి మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో "ఖేలో ఇండియా సంవాద్" వేడుకలు ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విశేషంగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఉన్న యువతను, క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా జీవితంలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడానికి ఎంతగానో తోడ్పడతాయని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రపంచ స్థాయిలో భారతదేశం క్రీడా శక్తిగా ఎదగాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు యువత మానసిక వికాసానికి, ఉత్సాహానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరిసే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ చురుగ్గా పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. – క్రీడారంగానికి ప్రాధాన్యత -- జిల్లా అధ్యక్షులు రమేష్అనంతరం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన యువత – – బలమైన భారత్" అనే స్ఫూర్తితో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు ఆటలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకుని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరణం ప్రహ్లాద్ రావు, శరత్ కుమార్ రెడ్డి, శంకర్ నాయక్, మాధవ రెడ్డిలతో పాటు పలువురు స్థానిక నాయకులు, కళాశాల అధ్యాపకులు, యువకులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11




డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది. కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవచ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమానులతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొచ్చు.డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రామోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులన్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది. మొత్తంగా చూస్తే, డ్రీమ్11 ఇకపై డబ్బులు గెలుచుకునే ఫాంటసీ స్పోర్ట్స్ యాప్‌గా కాకుండా, లైవ్ స్పోర్ట్స్, కంటెంట్, స్టాట్స్, కమ్యూనిటీ, సోషల్ కాంటెస్టులు, స్పోర్ట్స్ అనుభవాలను ఒకే చోట అందించే గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.

# ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా

వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను



విస్తరించడానికి సాధించిన పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.

# రెండో టెస్ట్‌లో టీమిండియాకు
# అనూహ్య ఫలితం

**శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా అజేయ శతకం**

**శ్రీలంకతో డ్రాగా ముగిసిన రెండో టెస్ట్**

**టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం**




శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం ఎదురైంది. విజయం ఖాయమనుకున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోనాల్ దినుషా(264 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 నాటౌట్) అజేయ శతకంతో టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసాడు. మరోవైపు ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో సోనాల్ దినుషా, టెయిలెండర్ల అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో శ్రీలంక డ్రాతో గట్టెక్కింది. దాంతో ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. 229/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను 154 ఓవర్లలో 429/9 స్కోర్ వద్ద డ్రా చేసింది. రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు తగిన ఓవర్లు లేకపోవడంతో.. శుభ్‌మన్ గిల్ షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. సోనాల్ దినుషా అజేయ శతకంతో పాటు పసింధు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92), కామిందు మెండీస్(92 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 55), కేశర నువాంత(150 బంతుల్లో 4 ఫోర్లతో 46) విలువైన పరుగులు చేశారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(3/121), రవీంద్ర జడేజా(3/94) మూడేసి వికెట్లు తీయగా.. ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, సారాన్ష్ జైన్ తలో వికెట్ తీసారు. తొలి సెషన్‌లోనే ఫలితం తేలుతుందని భారత్ భావించగా.. సోనాల్ దినుషా, కేశర నువాంత అడ్డుగోడగా నిలిచారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు.

32 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఈ ఇద్దరూ.. తొలి సెషన్‌లో 100 పరుగులు జోడించారు. దాంతో శ్రీలంక 329/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో కేశర నువాంత ఔటవ్వడంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ప్రభాత్ జయసూర్య కూడా ఔటవ్వడంతో భారత శిభిరంలో ఆశలు చిగురించాయి. కానీ లాహిరు కుమారతో కలిసి సోనాల్ దినుషా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జిడ్డుగా ఆడిన ఈ జోడీ.. భారత బౌలర్ల సహనాన్ని దెబ్బతీసింది. 383/8 స్కోర్‌తో శ్రీలంక టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇదే ప్రదర్శనను కొనసాగించిన శ్రీలంక 400 పరుగుల మార్క్‌ను అందుకుంది. 196 బంతుల్లో దినూషా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 90 బంతులాడిన లాహిరు కుమారను జడేజా ఔట్ చేసినా ఫలితం లేకపోయింది. అసితా ఫెర్నాండో(0 నాటౌట్) కలిసి దినుషా మరో 10 ఓవర్లు ఆడగా.. శ్రీలంక డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ వెంటనే షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. వర్షం అంతరాయం, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం, భారత ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం లోపించడం.. గిల్ సేన విజయాన్ని అడ్డుకున్నాయి.




## రవీంద్ర జడేజా చెత్త రికార్డ్..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ కాలంలో అత్యధిక నోబాల్స్ వేసిన ఆటగాడిగా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో జడేజా 88 నోబాల్స్ వేసాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌లో జడేజా మొత్తం నాలుగు నోబాల్స్ వేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో మూడు నోబాల్స్ వేసిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో ఒకటి వేసాడు. తొలి టెస్ట్‌లోనూ జడేజా నాలుగునో బాల్స్ వేసాడు. ఇన్నింగ్స్‌కు రెండు చొప్పున నోబాల్స్ సంధించాడు. ఇందులో ఒకటి ధనంజయ డి సిల్వాకు లైఫ్‌లైన్‌గా మారింది. దాంతో టెస్ట్ క్రికెట్‌లో ఒక స్పిన్నర్ అత్యధిక నో బాల్స్ వేసిన చెత్త రికార్డును జడేజా మూటగట్టుకున్నాడు. జడేజా తర్వాత రెండో స్థానంలో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ ఉన్నాడు.రెండో టెస్ట్‌లో జడేజాతో సహా భారత బౌలర్లంతా 10 నోబాల్స్ వేసారు. అఫ్గానిస్థాన్(14) తర్వాత అత్యధిక నోబాల్స్ వేసిన జట్టుగా భారత జట్టు అప్రతిష్టను మూటగట్టుకుంది.ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు.తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది.

# అఫ్గాన్‌తో టి20 సిరీస్‌కు
# అభిషేక్ శర్మపై వేటు?

భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ 2026లో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన తమ బలమైన జట్టును అధికారికంగా ప్రకటించింది. ఇందులో స్టార్ ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి జట్టులోకి రావడం విశేషం. నవీన్ చివరిసారిగా డిసెంబర్ 2024లో అఫ్గానిస్తాన్ తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి వచ్చే నెలలో జరగనున్న ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనుంది. ఈ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలోని ప్రసిద్ధ అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 15 మరియు 17 తేదీల్లో జరగనుంది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రమాదకరమైన జట్లను సైతం ఓడించే సత్తా ఉన్న అఫ్గానిస్తాన్‌ను టీమిండియా ఏమాత్రం తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. మరోవైపు, ఈ సిరీస్ భారత ఆటగాళ్లకు రాబోయే ఏషియన్ గేమ్స్ 2026 సన్నాహకాల కోసం అత్యంత కీలకమైన వేదికగా ఉపయోగపడనుంది.భారత్ గత జూలైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. అయితే అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడిన టీ20 సిరీస్‌లలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేక తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో సెలెక్టర్లు అఫ్గానిస్తాన్‌తో పోరు కోసం పటిష్టమైన సమతూకంతో కూడిన జట్టును ఎంపిక చేయాలని భావిస్తున్నారు. గతంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ఇటీవలి కాలంలో తీవ్ర ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. జింబాబ్వే పర్యటనతో పాటు, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ బ్యాట్‌తో రాణించడంలో విఫలమయ్యాడు. దీంతో అఫ్గానిస్తాన్ సిరీస్ నుంచి అతడిని తప్పించినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తోంది. అభిషేక్ శర్మ స్థానంలో కేరళకు చెందిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకున్న శాంసన్‌ను జింబాబ్వే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా సిరీస్‌తో అతను మళ్లీ మెయిన్ స్క్వాడ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌కు పునరాగమనం చేయడం ఖాయం. అయితే సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 2022 తర్వాత భువనేశ్వర్ భారత్ తరఫున మళ్లీ మ్యాచ్ ఆడలేదు. యితే ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తరఫున అద్భుత స్వింగ్ బౌలింగ్‌తో మెరిసిన భువీ, ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లోనూ నిలకడగా వికెట్లు తీస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. త్వరలోనే బీసీసీఐ పూర్తి జట్టు వివరాలను ప్రకటించే అవకాశం ఉంది.






# టాక్సిక్‌పై మిక్స్‌డ్ టాక్

### భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియా కూత

కేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' కు రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు నెలకొనడంతో అడ్వాన్స్ బుకింగ్స్‌లో అదిరిపోయే స్పందన లభించింది. అయితే సినిమా విడుదలైన తర్వాత మాత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ప్రీమియర్ షోల నుంచే సినిమాపై డివైడ్ టాక్ మొదలైంది. అడ్వాన్స్ బుకింగ్స్ కారణంగా తొలి రోజు భారీ ఓపెనింగ్స్ నమోదైనప్పటికీ, దీర్ఘకాలంలో సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు నిలబడుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో 'టాక్సిక్' తెలుగు థియేట్రికల్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. 'టాక్సిక్' సినిమాపై ప్రారంభం నుంచే భారీ బజ్ నెలకొంది. యశ్‌కు 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్, సినిమా భారీ స్థాయిలో రూపొందడం, పాన్ ఇండియా రిలీజ్ వంటి అంశాలు బిజినెస్‌పై ప్రభావం చూపాయి. ఈ సినిమాపై ఉన్న నమ్మకంతో దిల్ రాజు తెలుగు హక్కులను దక్కించుకున్నారని ప్రచారం జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లోనూ సినిమాపై చిత్రబృందం చూపించిన విశ్వాసం భారీగా కనిపించింది. మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ మిశ్రా ఈ సినిమా రూ. 2,000 కోట్ల వసూళ్ల సామర్థ్యం ఉన్న ప్రాజెక్ట్ అని చెప్పినట్లు దిల్ రాజు ప్రస్తావించడం అప్పట్లో వైరల్ అయింది. ఆ నమ్మకంతోనే తెలుగు రాష్ట్రాల్లో 'టాక్సిక్'ను భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేశారు. కానీ విడుదలైన మొదటి రోజే టాక్ అంచనాలకు భిన్నంగా రావడంతో ఇప్పుడు బాక్సాఫీస్ రన్‌పై చర్చ సాగుతోంది. 'టాక్సిక్'కు డివైడ్ టాక్ రావడంతో కొందరు నెటిజన్లు దిల్ రాజు భారీగా నష్టపోతారంటూ పోస్టులు పెడుతున్నారు. రూ. 100 కోట్ల వరకు నష్టం వస్తుందని కూడా సోషల్ మీడియాలో లెక్కలు వైరల్ అవుతున్నాయి.

# రంగస్థలంను మించి

## మరోమారు సుక్కుతో రామ్‌చరణ్ జోడీ

టాలీవుడ్ నుంచి రాబోతున్న అత్యంత క్రేజీ ప్రాజెక్టుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా కూడా ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' టాలీవుడ్‌లో ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ హిట్ కాంబినేషన్ మరోసారి జతకట్టబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రామ్ చరణ్ ఇటీవల 'పెద్ది'తో భారీ విజయాన్ని అందుకోగా, మరోవైపు సుకుమార్ 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేశారు. తమ తమ కెరీర్‌లో భారీ విజయాల తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేయబోతుండటం ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచుతోంది. అంతేకాదు, 'రంగస్థలం' వంటి ఐకానిక్ సినిమాను అందించిన కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. సుకుమార్



మార్క్ కథనం, రామ్ చరణ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ మరోసారి కలిస్తే బాక్సాఫీస్ వద్ద మరో భారీ సంచలనం నమోదవుతుందని అభిమానులు ఇప్పటికే అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నిర్మాత రవి శంకర్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కాంబినేషన్‌పై అభిమానులు ఎంతటి అంచనాలు పెట్టుకున్నా, వాటిని మించే స్థాయిలో సినిమా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. సినిమా టైటిల్, కథాంశం, ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు సంబంధించిన వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తాజా టాక్ ప్రకారం, ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం రామ్ చరణ్, సుకుమార్ ఇద్దరూ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నేపథ్యంలో, ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ఎలా ఉండబోతుందనేది
కూడా ఆసక్తికరంగా మారింది.



## రకుల్ నోట శూర్పణఖ కథ.. తెలియని విషయాలు బయటపెట్టిన నటి!

రామాయణంలో శూర్పణఖ అంటే చాలామందికి వెంటనే గుర్తుకొచ్చేది ప్రతినాయకురాలి పాత్రే. కానీ, 'రామాయణ' చిత్రంలో తాను పోషిస్తున్న శూర్పణఖ పాత్రలో అంతకుమించిన కోణాలున్నాయని నటి రకుల్ ప్రీత్ సింగ్ చెప్పింది. ఆ పాత్రలోని అనేక అంశాలు తనను ఈ సినిమా వైపు ఆకర్షించాయని తెలిపింది. రావణుడి సోదరిగా శూర్పణఖ పాత్రలో రకుల్ కనిపించనుంది. లంకలో అత్యంత అందమైన మహిళల్లో ఆమె ఒకరని చెబుతారని రకుల్ గుర్తుచేసుకుంది. ఆమెకు అహంకారం ఉన్నప్పటికీ.. పాత్రలో చాలా కోణాలున్నాయని చెప్పింది. నటిగా అలాంటి పాత్రలను ఆవిష్కరించడం ఆసక్తికరంగా ఉంటుందని తెలిపింది. స్క్రిప్ట్ చదివే వరకు శూర్పణఖ జీవితం గురించి తనకు తెలియని విషయాలు చాలానే ఉన్నాయని రకుల్ చెప్పింది. లక్ష్మణుడు ఆమె ముక్కు కోసిన ఘటనకు ముందు, తర్వాత జరిగిన పరిణామాలను సినిమాలో కొత్త కోణంలో చూపిస్తున్నట్లు వెల్లడించింది. రాముడిని శూర్పణఖ ఎలా కలుస్తుందన్న విషయాల్లోనూ కొత్త అంశాలు తెలుసుకున్నానని తెలిపింది. రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, సన్నీ డియోల్, రవి దూబే కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. 'రామాయణ: పార్ట్-1' 2026 నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నటుడు నారాయణరావు కన్నుమూత



ప్రముఖ నటుడు జీవీ నారాయణ రావు (73) కన్నుమూశారు. ఆయన ఇకలేరనే విషాదకర వార్తను నటి కరాటే కల్యాణి సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. నారాయణ రావు 100కు పైగా చిత్రాల్లో నటించారు. 1976లో కె.బాలచందర్ దర్శకత్వం వహించిన 'అంతులేని కథ' చిత్రంతో నటుడిగా పరిచయమైన ఆయన.. తొలి సినిమాకే ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకున్న నారాయణరావు.. రజనీకాంత్, చిరంజీవిలకు మంచి మిత్రుడే. 'అంతులేని కథ', 'ముత్యాల పల్లకి', 'అంగడి బొమ్మ', 'చిలకమ్మ చెప్పింది', 'గ్యాంగ్ లీడర్', హిట్లర్ వంటి సినిమాల్లో నటించారు. దేవాంతకుడు, ఇంటికో రుద్రమ్మ, యముడికి మొగుడు, పెళ్ళి నీకు శుభం నాకు సినిమాలను నిర్మించారు. నారాయణరావు మృతిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సంతాపం తెలిపింది. నారాయణరావుకు ఒక కుమారుడు, కుమార్తె. ప్రస్తుతం ఇద్దరూ విదేశాల్లో ఉంటున్నారు. కృష్ణాజిల్లా కురుమద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు బాల్యం, విద్యాభ్యాసం గుంతకల్లులో సాగింది. గిడుగు విశాలాక్షి వద్ద భరతనాట్యం, నటరాజ రామకృష్ణ వద్ద కూచిపూడి నృత్యం, ఎ.ఆర్.కృష్ణ వద్ద నటన నేర్చుకున్నారు. చదువుకునే రోజులలో మహమ్మద్ బీన్ తుగ్లక్, ప్రతాపరుద్రీయం, మంచుతెర తదితర నాటకాలలో నటించారు. దివంగత సినిమా నటులు కోట శ్రీనివాసరావు, నూతన ప్రసాద్, దేవదాస్ కనకాల తదితరులు నారాయణరావుకు రంగస్థల మిత్రులు. సినిమాలతో పాటు పలు టి.వి.సీరియళ్లలోనూ నారాయణ రావు నటించారు.

---

## రణబాలి రిలీజ్ అక్టోబర్ 16కు మార్పు




రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్, గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. భారీ యాక్షన్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా ఈ సినిమాను సెప్టెంబర్ 11 ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాలతో విడుదలను వాయిదా వేశారు. తాజాగా 'రణబాలి' కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ లుక్‌తో కూడిన కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో కనిపిస్తున్న ఇంటెన్స్ లుక్ సినిమాపై మరింత
ఆసక్తిని పెంచుతోంది. కొత్త రిలీజ్ డేట్ ప్రకారం దసరా సీజన్‌కు దగ్గరగా 'రణబాలి' ప్రేక్షకుల ముందుకు రానుంది. పండుగ సెలవులు, భారీ స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా కావడంతో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌పై మేకర్స్ భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే తేదీకి సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జైలర్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఆసక్తికరమైన బాక్సాఫీస్ క్లాష్‌కు తెరలేచింది. ఒకవైపు విజయ్ దేవరకొండకు తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ ఇండియా, ఇతర భాషల్లోనూ మంచి మార్కెట్ ఉంది. మరోవైపు రజినీకాంత్‌కు దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో ఈ రెండు సినిమాల పోటీపై ఇప్పటి నుంచే చర్చ మొదలైంది.




# అల్లు అర్జున్‌కు అరుదైన గౌరవం

## ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై మెరిసిన హీరో

అగ్రకథానాయకుడు అల్లు అర్జున్ మరో ఘనత సాధించారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా 'షోస్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, సినిమాలో కథ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బాలీవుడ్, దక్షిణాది సినిమా లేదా మరే ఇతర ప్రాంతీయ సినిమా అయినా సరే.. బాక్సాఫీస్ వద్ద ఆదరణ పొందాలంటే కథే ప్రధానం. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా హిట్ అవుతుంది. కొత్త కథను ప్రేక్షకులకు అందించడమే అన్నిటికంటే ముఖ్యం' అని అల్లు అర్జున్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమాల్లోని నటీనటుల స్టార్‌డమ్ కంటే కూడా సరైన కథే చిత్ర విజయాన్ని నిర్ణయిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2025 జనవరి నుంచి 2026 మార్చి వరకు సినిమాలు, ఓటీటీ, క్రీడలు, సంగీతం, టెలివిజన్.. ఇలా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100 మంది తారల జాబితాను 'షోస్టాపర్స్' పేరుతో ఫోర్బ్స్ ఇండియా తాజాగా విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో ఇండస్ట్రీకి చెందిన పలువురు నటీనటులు చోటు దక్కించుకున్నారు. అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్ బచ్చన్, మోహన్ లాల్, రజనీకాంత్, రామ్ చరణ్, షారుక్ ఖాన్, ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్, ఏఆర్ రెహమాన్, బాబీ దేవోల్, దుల్కర్ సల్మాన్, మాధవన్, రణ్‌వీర్ సింగ్, రిషబ్ శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనా రనౌత్ ఇందులో ఉన్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com